| 104. అల్ హుమజహ్ | సూరతుల్ హుమజహ్ | 104 سُورَةُ الهُمَزَةِ مَكِّيَّة |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسۡمِ اللهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○ |
| 1 (ఇతరుల) తప్పులెన్నుతూ, పరోక్ష నిందకు పాల్పడే ప్రతి ఒక్కడికీ మూడుతుంది. | వైలుల్ లి కుల్లి హుమజతిల్ లుమజహ్ (1) | وَيۡلٌ لِّكُلِّ هُمَزَةٍ لُّمَزَةِۨ ① |
| 2 వాడు ధనాన్ని పోగుచేసి, పదే పదే లెక్కపెడుతూ ఉంటాడు. | అల్లజీ జమఅ మాలౌఀ వ అద్దదహ్ (2) | الَّذِىۡ جَمَعَ مَالًا وَّعَدَّدَهٗ ② |
| 3 తన ధనం ఎల్లకాలం తన వెంటే ఉంటుందని వాడనుకుంటున్నాడు. | యహ్సబు అన్న మాలహూ అఖ్లదహ్ (3) | يَحۡسَبُ اَنَّ مَالَهٗۤ اَخۡلَدَهٗ ③ |
| 4 ఎన్నటికీ అలా జరగదు. వాడు తుత్తునియలు చేసివేసే దాంట్లో విసిరివేయబడతాడు. | కల్లా ల యుమ్బజన్న ఫిల్ హుత్వమహ్ (4) | كَلَّا لَيُنۡۢبَذَنَّ فِى الۡحُطَمَةِ ④ |
| 5 ఆ తుత్తునియలు చేసివేసేదాన్ని గురించి ఏమనుకున్నావు? | వమా అద్రాక మల్ హుత్వమహ్ (5) | وَمَاۤ اَدۡرٰٮكَ مَا الۡحُطَمَةُ ⑤ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ̣ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ̣ా అంటాము కదా! అలాగా. |
| خ ఖ̣ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంద్రించి పలికినట్టు ఖ̣ అని ఉచ్చరించాలి. |
| ع గ̣ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ̣ూ...అగ̣ూ... అన్నట్లు; గ̣టర్ గ̣ూ... అన్న పావురపు కూతలోని గ̣ శబ్దం. |
| ق క̣ | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| ف ఫ̣ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 6 అది అల్లాహ్ రాజేసినటువంటి అగ్ని. | నారుల్లాహిల్ మూక̣దహ్ (6) | نَارُ اللّٰهِ الْمُوْقَدَةُ ۙ﴿٦﴾ |
| 7 అది హృదయాల వరకూ చొచ్చుకు పోయేటటు వంటిది. | అల్లతీ తత్త్వలిఉ̣ అ̣లల్ అఫ్ఇదహ్ (7) | الَّتِيْ تَطَّلِعُ عَلَى الْاَفْـِٕدَةِ ۗ﴿٧﴾ |
| 8 ఆ అగ్ని వారిపై అన్ని వైపుల నుండీ మూసివేయబడుతుంది. | ఇన్నహా అ̣లైహిమ్ ముఅ్స్వదహ్ (8) | اِنَّهَا عَلَيْهِمْ مُّؤْصَدَةٌ ۙ﴿٨﴾ |
| 9 వారు పొడవాటి స్తంభాల (అగ్ని కీలల) మధ్య (చిక్కుకుని ఉంటారు). | ఫీ అ̣మదిమ్ ముమద్దదహ్ (9) | فِيْ عَمَدٍ مُّمَدَّدَةٍ ﴿٩﴾ |